## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :159 మంగళవారం, జనవరి 7, 2026 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## చర్లపల్లి టెర్మినల్‌తో గణనీయ అభివృద్ధి

**సుస్థిరమైన మౌలిక సదుపాయాలను సృష్టించడంలో ఇదో ముందడుగు**

**దేశం 100 శాతం రైల్వే లైన్ల విద్యుదీకరణకు చేరువవుతోంది**

**తెలంగాణ, జమ్మూకశ్మీర్, ఒడిశాల్లో రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ: తెలంగాణలోని చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ స్టేషన్‌ను ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానం చేయడం ద్వారా ఈ ప్రాంతంలో గణనీయ అభివృద్ధి సాకారం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. చర్లపల్లి స్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్‌లు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, సౌరశక్తితో నడిచే కార్యకలాపాలతో సహా సుస్థిరమైన మౌలిక ఆధునిక సౌకర్యాలను సృష్టించడంలో ఇది ఒక ముందడుగు అని అన్నారు. ఈ కొత్త టెర్మినల్ సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడలలోని ప్రస్తుత స్టేషన్లపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు ప్రజలకు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా చేస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి ప్రాజెక్ట్‌లు ప్రజల జీవన సౌలభ్యాన్ని పెంపొందించడమే కాకుండా, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా వ్యాపారాన్ని సులభతరం చేయడాన్ని ప్రోత్సహిస్తాయని మోదీ ఉద్ఘాటించారు. సమష్టిగా ఈ వృద్ధిని మరింతగా వేగవంతం చేసేందుకు తాను నిశ్చయించుకున్నానని ప్రధాని అన్నారు. చర్లపల్లి న్యూ టెర్మినల్ రైల్వే స్టేషన్‌తో పాటు జమ్మూ రైల్వే డివిజన్, ఈస్ట్‌కోస్ట్ రైల్వే రాయగడ రైల్వే డివిజన్ భవనానికి ప్రధాని మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేశారు. తర్వాత మోదీ మాట్లాడారు. "జమ్మూకశ్మీర్, తెలంగాణ, ఒడిశాలో రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభంతో పర్యాటకం

(మిగతా 2వ పేజీలో)



## కరెంటు భారం ఇక ఉండదు!

**మీ కరెంటుతో మీకే ఆదాయం: సీఎం.. 'కుప్పం'లో పీఎం సూర్యఘర్‌కు శ్రీకారం**

**3 రోజుల పర్యటన కోసం కుప్పం రాక.. ద్రవిడ వర్సిటీలో 'స్వర్ణ కుప్పం విజన్-2029' ఆవిష్కరణ**

**వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజెంటేషన్.. 'నెట్ జీరో'పై కాన్పూర్ ఐఐటీతో ఎంవోయూ**

**చీగలపల్లెలో ప్రకృతి సాగు రైతులతో ముఖాముఖి.. రాత్రికి 4 మండలాల టీడీపీ నేతలు, శ్రేణులతో భేటీ**

కుప్పం, జనవరి 6 : 'నా చిన్నప్పుడు ఇంట్లో కరెంటు ఉంటే గొప్పగా చెప్పుకొనేవాళ్లం. ఇప్పుడు మన ఇళ్లపై మనమే కరెంటు ఉత్పత్తి చేసుకునే స్థాయికి ఎదిగాం. కుప్పంలోని నడిమూరు.. రాష్ట్రంలోనే తొలి సోలరైజేషన్ గ్రామంగా చరిత్రలో నిలువనుంది. దీనివల్ల ఇక కరెంటు బిల్లుల భారం ఉండదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భవిష్యత్‌లో ప్రతి కుటుంబమూ మిగులు కరెంటును అమ్ముకునే స్థాయికి ఎదిగేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ దిశగానే కుప్పం నియోజకవర్గాన్ని సోలార్ పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక చేసి నడిమూరు నుంచి సోలరైజేషన్‌కు శ్రీకారం చుట్టానని చెప్పారు. తాను దశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో మూడ్రోజుల పర్యటన కోసం సోమవారం ఆయన బెంగళూరు మీదుగా వచ్చారు. తొలిరోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మొదట ద్రవిడ విశ్వవిద్యాలయంలో

(మిగతా 2వ పేజీలో)

## ఏసీబీ విచారణకు హాజరుకాకుండానే వెనక్కి..

**న్యాయవాదులతో కలిసి ఏసీబీ కార్యాలయానికి వచ్చిన కేటీఆర్**

**లోపలికి ఒక్కరే వెళ్లాలంటూ అడ్డుకున్న పోలీసులు**

**తన వెంట న్యాయవాదులు ఉంటే ఇబ్బందేమిటని నిలదీసిన కేటీఆర్**

**తాను విచారణకు సహకరిస్తున్నా పోలీసులు అడ్డుకుంటున్నారని మండిపాటు**

**అయినా ససేమిరా అన్న పోలీసులు..దాదాపు 40 నిమిషాలపాటు హైడ్రామా**

**చివరికి ఏసీబీ ఏఎస్పీకి లిఖితపూర్వక వివరణ ఇచ్చి వెనుదిరిగిన కేటీఆర్**

**ఈనెల 9న విచారణకు రావాలంటూ కేటీఆర్‌కు మరోమారు ఏసీబీ నోటీసులు**





## 22న కేసీఆర్ విచారణ!

**23, 24తేదీల్లో హరీశ్‌రావు, ఈటల కూడా**



## కొత్త ఏడాదిలోనూ భారీగా నియామకాలు

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ఏడాదిలో 56 వేల కొలువులు భర్తీ చేసినట్లు వెల్లడి**

**జెన్‌కో ఏఈ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ**

హైదరాబాద్: 'ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే టీజీపీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేసింది. యూపీఎస్సీ తరహాలో ఉద్యోగ నియామకాలకు సంబంధించి జాబ్ కేలండర్ ప్రకటించింది. పారదర్శకంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి ఏడాదిలో 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసింది. ప్రతి నెలా ఏదో ఒక నియామక పత్రాలు అందజేస్తున్నాం. నూతన సంవత్సరంలో కూడా పెద్ద ఎత్తున నియామకాలుంటాయి. వాటికి సంబంధించిన నోటిఫికేషన్లు వస్తాయి..'అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో)లో ఏఈ పోస్టులకు ఎంపికైన 315 మంది అభ్యర్థులకు సోమవారం ఆయన నియామక పత్రాలు అందజేశారు. సచివాలయం ఎదుట ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొలువుల కోసం కొట్లాడిన నిరుద్యోగుల ఆశలను గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు అడియాసలు చేశారని విమర్శించారు. కొలువులు లేక నిరాశ నిస్పృహలకు గురైన నిరుద్యోగ యువత ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ఉద్యోగాలు వస్తాయని భావించి ప్రజా ప్రభుత్వాన్ని

(మిగతా 2వ పేజీలో)

## హెచ్‌ఎంపీవీ కలకలం

**భారత్‌లో ఐదు కేసులు**

**బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో వైరస్ బారిన పడ్డ ఐదుగురు శిశువులు**

**అందరూ నెలల వయసు చిన్నారులే!**

**ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం: కేంద్రం**

**పాత వైరస్సే.. ఆందోళన అక్కర్లేదు: వైద్యులు**

**ప్రతి ఆస్పత్రిలో 20 పడకలు.. సీఎం ఆదేశం**




కొద్దిరోజులుగా చైనాను కలవరపెడుతున్న 'హ్యూమన్ మెటాన్యూమోవైరస్ (హెచ్‌ఎంపీవీ)'.. మన దేశంలోకీ అడుగుపెట్టింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారులు.. గుజరాత్‌లో ఒక శిశువు, చెన్నైలో మరో ఇద్దరు చిన్నారులు ఈ వైరస్ బారిన పడినట్టు భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ప్రకటించింది. బెంగళూరులో.. బ్రాంకోన్యుమోనియాతో బాధపడుతున్న మూడు నెలల పాపను ఆస్పత్రిలో చేర్చగా, వైద్య పరీక్షల్లో హెచ్‌ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. అయితే, ఆ పాపకు చికిత్స చేసి, డిశ్చార్జి కూడా చేసినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అదే ఆస్పత్రిలో.. అదే సమస్యతో బాధపడుతున్న ఎనిమిది నెలల వయసున్న బాబుకు కూడా హెచ్‌ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. ఆ బాబుకు చికిత్స చేస్తున్నామని.. ప్రస్తుతం కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. అలాగే.. రాజస్థాన్‌లోని దుంగార్పూర్‌కు చెందిన రెండు నెలల వయసున్న బాబు శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుండడంతో తల్లిదండ్రులు ఆ శిశువును అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. డిసెంబరు 26న ఆ బాలుడికి

(మిగతా 2వ పేజీలో)

# హెచ్‌ఎంపీవీ కలకలం




హెచ్‌ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. తొలుత ఆ చిన్నారికి వెంటిలేటర్ చికిత్స అవసరమైందని.. ఇప్పుడతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే ఈ వైరస్ గురించి అంతగా ఆందోళన చెందాల్సిన పని లేదని.. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థంగా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఐసీఎంఆర్‌తోపాటు, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ నెట్‌వర్క్ వద్ద ఉన్న తాజా సమాచారం ప్రకారం.. దేశంలో ఫ్లూ తరహా కేసులు, తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల సంఖ్య అసాధారణ స్థాయిలో ఏమీ పెరగలేదని స్పష్టం చేసింది. అయినా, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని.. సంవత్సరం పొడుగునా హెచ్‌ఎంపీవీ వ్యాప్తి తీరును ఐసీఎంఆర్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ పరిశీలిస్తూనే ఉంటాయని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా.. భయపడాల్సిన పని లేదని ప్రజలకు భరోసా ఇచ్చాయి. బెంగళూరులో గుర్తించినవి ఇప్పటికే దేశంలో ఉన్న పాత వైరస్ రకాలేనని.. అవి ప్రాణాంతకం కాదని, కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావ్ ప్రకటించారు. బెంగళూరులో రెండు కేసులు నమోదైన నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులతో ఆయన భేటీ అయి పరిస్థితిని సమీక్షించారు. ఆ శిశువులిద్దరి ఆరోగ్యం సాధారణంగానే ఉందని తెలిపారు. ప్రజలందరూ సాధారణ ముందుజాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ఈ వైరస్ ప్రధానంగా పిల్లలపై ప్రభావం చూపుతుందని.. సాధారణ జలుబు తరహా ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుందని, కొవిడ్–19 లాగా వ్యాపించదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైతే దీనికి సంబంధించి అసహజమైన పరిణామాలేవీ లేవు కాబట్టి.. ఈ వైరస్‌వ్యాప్తి కట్టడికి కొవిడ్ తరహా ప్రోటోకాల్స్ పాటించాల్సిన అవసరం లేదని దినేశ్ గుండూరావ్ తేల్చిచెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎనిమిది నెలల చిన్నారి కూడా మంగళవారం డిశ్చార్జ్ కానున్నట్టు ఆయన వెల్లడించారు. ఇక.. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని గుజరాత్ ఆరోగ్య మంత్రి రుషీకేశ్ పటేల్ ప్రకటించారు. జనవరి 4నే దీనిపై ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించినట్టు తెలిపారు. మరోవైపు.. కేసుల సంఖ్య పెరిగినా ఎలాంటి ఇబ్బందీ లేకుండా చికిత్స చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఢిల్లీ ప్రభుత్వం దేశరాజధానిలోని ఆస్పత్రులకు సూచించింది.

**పాత వైరస్సే!**

నాలుగేళ్ల క్రితం చైనాలో మొదలై ప్రపంచం మొత్తానికీ పాకి లక్షలాది ప్రాణాలు పోవడానికి కారణమైన 'సార్స్ కొవ్ 2' లాగా హెచ్‌ఎంపీవీ కొత్త వైరస్ కాదు. 2001లోనే గుర్తించిన 'కామన్ రెస్పిరేటరీ వైరస్' ఇది. చిన్నపిల్లల్లోనే కాదు.. రోగనిరోధక శక్తి సరిగ్గా లేకపోతే అన్ని వయసులవారిలో ఎగువ, దిగువ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. ఈ వైరస్ సోకితే.. జలుబులాంటి లక్షణాలు కనపడతాయి. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో చలికాలంలో హెచ్‌ఎంపీవీ ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతుంటాయి. ఉదాహరణకు 2023లో ఆస్ట్రేలియాలో వారం వ్యవధిలోనే 1100కు పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే చైనాలో కూడా చలి ఎక్కువగా ఉన్న ఉత్తరాది ప్రాంతాల్లో హెచ్‌ఎంపీవీ కేసులు పెరిగాయి. కరోనా సృష్టించిన విలయం నేపథ్యంలో.. చైనాలో హెచ్‌ఎంపీవీ కేసులు పెరుగుతున్నాయన్న వార్త ప్రపంచం మొత్తాన్నీ భయంలోకి నెట్టింది. ఇప్పటికే సీజనల్ వ్యాధిగా మారినందున.. హెర్డ్ ఇమ్యూనిటీ వచ్చేసి ఉంటుందని, ఇది కరోనాలాగా మహమ్మారిగా(పాండెమిక్) మారే ముప్పు లేదని వైద్యులు చెబుతున్నారు.

**తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలు**

తుమ్మేటప్పుడు, దగ్గేటప్పుడు నోటికి అడ్డంగా చేతి రుమాలు లేదా టిష్యూ పేపర్ పెట్టుకోవాలి. చేతులను తరచుగా సబ్బు, నీరు లేదా ఆల్కహాల్ బేస్డ్ శానిటైజర్‌తో 20 సెకన్లు శుభ్రం చేసుకోవాలి. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడేవారు.. రద్దీప్రదేశాలకు వెళ్లకూడదు. ఒకవేళ బయటకు వెళ్లాల్సివస్తే నాణ్యమైన మాస్క్ ధరించాలి. వైరస్ సోకినవారు సైతం మాస్క్ ధరించి ఉండాలి. ఇతరులకు దూరంగా ఉండాలి (సెల్ఫ్ ఐసోలేషన్). పౌష్టికాహారం తీసుకోవాలి. మంచినీళ్లు ఎక్కువగా తాగుతుండాలి. మనం ఉండే చోట గాలి, వెలుతురు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. కరచాలనాలు చేసుకోవడం ఆపేయాలి. ఒకరు వాడిన రుమాలు మరొకరు వాడకూడదు. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడేవారికి మరీ దగ్గరగా మెలగకూడదు. చేతులతో ముఖాన్ని కళ్లు–ముక్కు–నోటి భాగాలను పదేపదే తాకకుండా ఉండాలి.

**వ్యాప్తి ఇలా...**

ఈ వైరస్ సోకినవారు తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా, ఆ తుంపర్లు పడిన ప్రాంతాలను/వస్తువులను ఇతరులు తాకడం వల్ల, వైరస్ బారిన పడ్డవారితో సన్నిహితంగా మెలగడం వల్ల.. ఇతరులకు సోకుతుంది. వైరస్ ఇన్‌క్యుబేషన్ పీరియడ్.. అంటే, అది శరీరంలో ప్రవేశించినప్పటి నుంచి లక్షణాలు కనిపించడానికి పట్టే సమయం.. 3 నుంచి 6 రోజులు. నవజాత శిశువులు, ఐదేళ్లలోపు పిల్లలు, ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే వృద్ధులు, హెచ్ఐవీ వంటివాటితో బాధపడేవారు, అవయవాల మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకుని రోగనిరోధకశక్తిని అణచివేసే మందులు వాడుతున్నవారు ఈ వైరస్ బారిన పడే ముప్పు ఎక్కువ.

**ఇవీ లక్షణాలు**

సాధారణంగా మనకు జలుబు చేసినప్పుడు ఎలాంటి లక్షణాలు ఉంటాయో.. హెచ్‌ఎంపీవీ సోకినప్పుడు కూడా అవే లక్షణాలు కనిపిస్తాయి. జలుబు, దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు రెండు నుంచి ఐదు రోజులపాటు ఉండి, ఆ తర్వాత తగ్గిపోతాయి. అయితే.. రోగనిరోధక శక్తి బలంగా లేని పసివారికి, వృద్ధులకు ఈ వైరస్ సోకితే వారు న్యూమోనియా, బ్రాంకైటిస్ బారిన పడే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలంలో వచ్చే చాలారకాల సీజనల్ ఇన్ఫెక్షన్ల వంటిదే కాబట్టి దీని విషయంలో కూడా సాధారణ ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే సరిపోతుందని వారు పేర్కొంటున్నారు.

# ఏసీబీ విచారణకు హాజరుకాకుండానే వెనక్కి..



హైదరాబాద్: ఫార్ములా%–%ఈ కార్ల రేసు కేసులో సోమవారం ఏసీబీ కేంద్ర కార్యాలయం వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ శాఖ మాజీ మంత్రి కేటీ రామారావు... ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు బంజారాహిల్స్‌లోని ఏసీబీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. తన న్యాయవాదులను కూడా వెంటతీసుకుని వచ్చారు. కానీ ఏసీబీ కార్యాలయానికి సమీపంలోనే పోలీసులు అడ్డుకున్నారు. ఏసీబీ నోటీసుల ప్రకారం.. న్యాయవాదులకు అనుమతి లేదని, ఒక్కరే విచారణకు హాజరుకావాలని పేర్కొన్నారు. న్యాయవాదులు వెంట ఉంటే ఇబ్బంది ఏమిటని, వారిని అనుమతించాలని కేటీఆర్ పట్టుబట్టారు. దాదాపు 40 నిమిషాల పాటు ఏసీబీ కార్యాలయం సమీపంలో తన వాహనంలోనే వేచి ఉన్నారు. చివరికి ఏసీబీ అధికారులకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చి అక్కడి నుంచి వెనుదిరిగారు.

**న్యాయవాదులు ఉంటే ఇబ్బంది ఏమిటి?**

ఫార్ములా%–%ఈ కారు రేసు కేసులో ఏసీబీ నోటీసుల ప్రకారం విచారణకు హాజరయ్యేందుకు కేటీఆర్ సోమవారం ఉదయం 10 గంటలకు నందినగర్‌లోని తన నివాసం నుంచి బయలుదేరారు. పోలీసులు ఏసీబీ కార్యాలయం సమీపంలో బారికేడ్లు పెట్టి కేటీఆర్ వాహనాన్ని అడ్డుకున్నారు. కేవలం కేటీఆర్ ఒక్కరే ఏసీబీ కార్యాలయంలోకి వెళ్లాలని పేర్కొన్నారు. దీంతో న్యాయవాదులతో కలిసి విచారణకు హాజరైతే తప్పేమిటని.. న్యాయవాదులను తీసుకురావొద్దని ఏసీబీ అధికారులు కాకుండా పోలీసులు ఎందుకు చెబుతున్నారని కేటీఆర్ నిలదీశారు. అయినా పోలీసులు అనుమతించలేదు. కాసేపు ఏసీబీ ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. ఆ తర్వాత కూడా న్యాయవాదులను అనుమతించేందుకు ససేమిరా అన్నారు. మరోవైపు కేటీఆర్ కూడా పట్టుబట్టి తన వాహనంలోనే కూర్చుని వేచిచూశారు. పలుమార్లు పోలీసులు, కేటీఆర్ మధ్య చర్చలు జరిగినా ఎవరూ వెనక్కి తగ్గలేదు. ఇలా 40 నిమిషాల పాటు హైడ్రామా చోటు చేసుకుంది. చివరికి న్యాయవాదులు లేకుండా విచారణకు హాజరుకాబోనని, లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చి తిరిగి వెళ్లిపోతానని కేటీఆర్ తేల్చి చెప్పారు. దీనితో ఏసీబీ కేంద్ర కార్యాలయం నుంచి బయటికి వచ్చిన అడిషనల్ ఎస్పీ ఖాన్.. కేటీఆర్ నుంచి లిఖిత పూర్వక సమాధానం తీసుకున్నారు.

**వారిపై నమ్మకం లేదు.. అందుకే లాయర్లతో వచ్చా..: కేటీఆర్**

ఏసీబీ కార్యాలయం బయట వేచి ఉన్న సమయంలో కేటీఆర్ తన వాహనంలోనే ఉండి మీడియాతో మాట్లాడారు. "చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడిగా ఏసీబీ కార్యాలయానికి వచ్చాను. కానీ ఈ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా నాకు ఉన్న హక్కులను కాలరాసేలా వ్యవహరిస్తోంది. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తోందా.. లేక రేవంత్ రాజ్యాంగం నడుస్తోందా? గతంలో మా పార్టీ నాయకుడు నరేందర్‌రెడ్డిని కూడా విచారణ పేరుతో పిలిచి ఆయన చెప్పని విషయాలను స్టేట్‌మెంట్‌లో నమోదు చేశారు. ఆయన నా పేరు చెప్పినట్టుగా అసత్యాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకు వదిలారు. ఇప్పుడు నా విషయంలో కూడా అదే విధంగా చేసే అవకాశం ఉంది. పోలీసులపై నాకు విశ్వాసం లేదు. అందుకే న్యాయవాదులతో వచ్చాను. అయినా నా వెంట న్యాయవాదులు కూడా ఏసీబీ కార్యాలయంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వానికి సమస్య ఏమిటో చెప్పాలి. ఒక పౌరుడిగా నాకు న్యాయవాదుల సహకారం తీసుకునే హక్కు లేదా? అయితే ఆ విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలి.."అని కేటీఆర్ డిమాండ్ చేశారు

**సోదాల పేరిట కుట్రకు పాల్పడే ప్రయత్నం**

"నేను ఏసీబీ విచారణకు హాజరయ్యే సమయంలోనే నా ఇంటిపై ఏసీబీ దాడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్టుగా నాకు సమాచారం ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ దాడుల్లో ఏవైనా చట్టవ్యతిరేకమైన వస్తువులు, పత్రాలు నా ఇంట్లో వాళ్లే పెట్టి.. అవి సోదాల్లో దొరికాయని చెప్పే కుట్ర కూడా జరుగుతోంది. మా ఇంట్లో ఈ రోజు (సోమ వార) మా మామగారి రెండో సంవత్సరీకం కార్యక్రమం ఉంది. అది జరుగుతుండగా సోదాలు చేసేందుకు సిద్ధమైనట్టు సమాచారం ఉంది. గతంలోనూ దీపావళి పండుగ చేసుకుంటే కూడా పోలీసులతో సోదాలు చేయించారు. డ్రగ్స్ పట్టుబడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా అబద్ధాలు చెప్పారు. నేను ఈ రోజు విచారణకు హాజరుకావాల్సిన అవసరం లేదు. అయినా నేను ఏ తప్పూ చేయలేదు కాబట్టే ధైర్యంగా ఏసీబీ విచారణకు వచ్చాను.."అని కేటీఆర్ పేర్కొన్నారు.

**ప్రజల దృష్టి మళ్లించే కుట్ర..**

రేవంత్‌రెడ్డి రైతు భరోసాలో కోత విధించి రైతులకు చేసిన ద్రోహం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ కుట్రకు పాల్పడు తున్నారని కేటీఆర్ ఆరోపించారు. "నేను సీఎంకు చెప్పేది ఒక్కటే.. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదు. ఏసీబీ అధికారులు విచారణ పేరిట నన్ను అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో మంత్రిగా నిర్ణయం తీసుకున్నాను. అలాంటప్పుడు ఇంకా నా దగ్గర ఏం సమాచారం ఉంటుంది?.."అని ప్రశ్నించారు. ఏసీబీ అధికారులు అనుమతిస్తే కార్యాలయం లోపలికి వచ్చి ఇద్దామనుకున్న పత్రాన్ని ఇక్కడే ఇచ్చి వెళతానని.. మళ్లీ ఏసీబీ అధికారులు రమ్మంటే వస్తానని చెప్పారు. లాయర్లు లేకుండానే విచారణకు రావాలని పోలీసులు చెబుతున్నారని.. దర్శకుడు రాజమౌళిని మించిన టాలీవుడ్ కథలు అల్లుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**ఏసీబీ అధికారులకు ఇచ్చిన సమాధానంలో ఏముంది?**

? ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ డీఎస్పీ మాజిద్‌ఖాన్‌కు కేటీఆర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టులో సవాల్ చేశానని, డిసెంబర్ 31న ఈ అంశంలో తుది వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వు చేసిందని గుర్తు చేశారు. హైకోర్టులో ఏసీబీ ప్రతివాదిగా ఉందని, తన పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు కూడా వినిపించిందని వివరించారు. హైకోర్టు ఏ క్షణమైనా తీర్పు ప్రకటించే అవకాశం ఉన్న ఈ సందర్భంలో ఏసీబీ తనకు నోటీసు ఇచ్చిందని పేర్కొన్నారు. "సమాచారంతోపాటు డాక్యుమెంట్లు అందివ్వాలని ఏసీబీ నోటీసులలో ప్రస్తావించారు. ఏ అంశాలపై సమాచారం కావాలన్న విషయాన్ని నోటీసులలో స్పష్టంగా ప్రస్తావించలేదు. మీకు ఏ డాక్యుమెంట్లు కావాలో తెలియజేయడంతోపాటు తగిన సమయం ఇవ్వండి. నేను చట్టాన్ని గౌరవించే పౌరుడిని. నాకు న్యాయబద్ధంగా ఉన్న హక్కులు కాపాడబడితేనే ఈ విషయంలో నేను మీకు పూర్తిగా సహకరిస్తాను. హైకోర్టు తుది తీర్పు తర్వాత ముందుకు వెళ్లాలని కోరుతున్నాను"అని కేటీఆర్ లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

**ఎలక్టోరల్ బాండ్లపై చర్చకు సిద్ధం**

"పార్లమెంట్ ఆమోదించిన ఎలక్టోరల్ బాండ్లు ఇవ్వడం అవినీతి అని ఎలా అంటారు? దేశవ్యాప్తంగా అన్ని పార్టీలకు వచ్చిన ఎలక్టోరల్ బాండ్లపై మేం చర్చకు సిద్ధం. 2022లో గ్రీన్‌కో కంపెనీ ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా%–%ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీలకు కూడా గ్రీన్‌కో ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చింది. ఫార్ములా%–%ఈ రేస్ కారణంగా నష్టపోవడంతో గ్రీన్‌కో ఒప్పందం నుంచి తప్పుకుంది. కాంగ్రెస్‌కు 340 కంపెనీలు రూ.1,351 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చాయి. తెలంగాణలో తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ వాళ్లు తమకు అందిన ఎలక్టోరల్ బాండ్లపై ఏమంటారు?"అని కేటీఆర్ ప్రశ్నించారు.

## చర్లపల్లి టెర్మినల్‌తో గణనీయ అభివృద్ధి

మరింత పెరుగుతుంది. ఈ ప్రాంతాల్లో సామాజిక–ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది" అని అన్నారు.

**త్వరలోనే తొలి బుల్లెట్ రైలు**

"ఇవాళ ప్రజలు ఎక్కువదూరాలను తక్కువ సమయంలో పూర్తిచేయాలనుకుంటున్నారు. అందుకు తగ్గట్లే మేం పనిచేస్తున్నాం. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లడం చూశాక నాకెంతో సంతోషం కలిగింది. ఇది కేవలం ప్రారంభం మాత్రమే. భారతదేశంలో మొదటి బుల్లెట్ రైలు పరుగులు తీసే రోజు కూడా ఎంతో దూరంలో లేదు. రాబోయే రోజుల్లో రైల్వేల ప్రయాణం ఓ గుర్తుండిపోయే మధురస్మృతిగా నిలిచిపోయేలా చేస్తాం. దేశంలో 2014లో 74 ఉన్న విమానాశ్రయాల సంఖ్య నేడు 150కి పైగా పెంచాం. 5 నగరాల నుంచి 21 నగరాలకు మెట్రో సేవలు విస్తరించాం. దేశం కలిసికట్టుగా, అంచెలంచెలుగా ముందుకు సాగుతోందనడానికి ఇలాంటి కార్యక్రమం ఒక నిదర్శనం" అని అన్నారు.

## కరెంటు భారం ఇక ఉండదు!

'స్వర్ణ కుప్పం విజన్–20 29' డాక్యుమెంట్‌ను ఆవిష్కరించా రు. వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గ అభివృద్ధిపై పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజలను పేదరికం నుం చి బయటపడేసే పీ–4(పబ్లిక్, ప్రైవేటు, పీపుల్, పార్ట్‌నర్‌షిప్) విధానంతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతానన్నారు.

**లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో..**

అనంతరం కుప్పం మండలంలోని నడిమూరులో 'పీఎం సూర్యఘర్' పైలట్ ప్రాజెక్టును చంద్రబాబు ప్రారంభించారు. గ్రామంలో 132 ఇళ్లు ఉండగా.. 96 ఇళ్లను ఈ పథకానికి ఎంపిక చేశారు. 15 ఇళ్లకు సౌర ఫలకాలను అమర్చి సోలరైజేషన్ ప్రారంభించారు. లబ్ధిదారులు సుబ్రమణ్యం, నాగరాజు, పద్మావతి, చిన్నస్వామి ఇళ్లల్లో వాడుతున్న సౌరవిద్యుత్ పనితీరును చంద్రబాబు స్వయంగా పరిశీలించి.. వారి కుటుంబ సభ్యులతో కలిసి టీ తాగారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సోలార్ విద్యుత్ పనితీరును వివరించారు. లబ్ధిదారులు, గ్రామస్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. 'సూర్యఘర్ పథకంతో భవిష్యత్‌లో కరెంటు బిల్లు కట్టే భారం ఉండదు. ప్రతి ఇల్లూ నెలకు 200 యూనిట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. మిగులు కరెంటుతో ఏడాదికి రూ.4 వేల ఆదాయం వస్తుంది' అని ఆయన చెప్పారు. జూన్‌లోగా కుప్పానికి హంద్రీ–నీవా జలాలను తీసుకొస్తామన్నారు. ఆ తర్వాత.. నియోజకవర్గాన్ని కాలుష్యరహితంగా తయారుచేసే 'నెట్ జీరో' కాన్సెప్టపై కాన్పూర్ ఐఐటీ ప్రతినిధులతో ఎంవో యూ కుదుర్చుకున్నారు. చీగలపల్లెలో 'ఆర్గానిక్ కుప్పం' కార్యక్రమంలో వ్యవసాయం చేస్తున్న రైతులతో చంద్రబాబు మాట్లాడారు. రాత్రికి ద్రవిడ యూనివర్సిటీకి చేరుకుని టీడీపీ శ్రేణులతో సీఎం సమావేశమయ్యారు.

## కొత్త ఏడాదిలోనూ భారీగా నియామకాలు

తీసుకువచ్చారని అన్నారు. వారి ఆశలు వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగావకాశాలు, స్వయం ఉపాధి కల్పించేందుకు సీఎం, మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేశ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించే విధంగా ఈ నెల 9న తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ పాలసీ%–%2025ని ప్రకటించనున్నామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తెలంగాణను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు తయారు చేశామన్నారు. ఇందుకోసం అదనంగా 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. 2030 నాటికి రాష్ట్ర గరిష్ట విద్యుత్ డిమాండ్ 22,448 మెగావాట్లకు చేరుకుంటుందని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ) అంచనా వేసిందని, ఆ మేరకు విద్యుత్ ఉత్పత్తి, సరఫరాకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు.

**'చెమట చుక్కలకు తర్ఫీదు'లోగో ఆవిష్కరణ**

సింగరేణి సంస్థ రూపొందించిన 'చెమట చుక్కలకు తర్ఫీదు'లోగోను డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై కోల్ బెల్ట్ యువతకు అవగాహన కల్పించేందుకు సింగరేణి సంస్థ చేస్తున్న ప్రయత్నాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్.బలరాం నాయక్ పాల్గొన్నారు.

## 22న కేసీఆర్ విచారణ
## 23, 24తేదీల్లో హరీశ్‌రావు, ఈటల కూడా

హైదరాబాద్, జనవరి 6 : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ వైఫల్యాలతోపాటు ఆర్థిక అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఈనెల 22వ తేదీన మాజీ సీఎం కేసీఆర్‌ను విచారించాలని యోచిస్తోంది. ఈనెల 17న జస్టిస్ పినాకి చంద్రఘోష్ హైదరాబాద్‌కు రానున్నారు. 18న విచారణ ప్రక్రియపై అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిసింది. 20, 21వ తేదీల్లో.. అధికారుల క్రాస్‌ఎగ్జామినేషన్ చేయనున్నారు. 22వ తేదీన విచారణకు హాజరవ్వాల్సిందిగా మాజీ కేసీఆర్‌కు సమన్లు పంపనున్నట్లు సమాచారం. ఒకవేళ కేసీఆర్ తాను నేరుగా రాలేనని, వర్చువల్‌గా హాజరవుతానని కోరినా.. కమిషన్ దానికి సమ్మతించే అవకాశాలున్నాయి. స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిఈ మాజీ ఎస్‌ఈ మురళీకృష్ణ అమెరికాలో ఉండగా.. ఆయనను కూడా వర్చువల్‌గా విచారించిన విషయం తెలిసిందే..! ఒకవేళ కేసీఆర్ అనారోగ్య సమస్యలను కారణంగా చెబుతూ.. లేఖను రాసినా, దాన్ని ప్రామాణికంగా చేసుకుని, విచారణను కొనసాగించే అవకాశాలున్నట్లు సమాచారం. విద్యుత్తు విచారణ కమిషన్ కూడా ఇదే విధానాన్ని అవలంబించింది. జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ రాసిన లేఖనే ఆయన అభిప్రాయంగా పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కాగా.. జస్టిస్ ఘోష్ కమిషన్ కాళేశ్వరం విషయంలో ఈనెల 23న మాజీ మంత్రి హరీశ్‌రావును, 24న ఆర్థిక శాఖ మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను విచారించే అవకాశాలున్నాయి. వీరిద్దరూ కూడా క్రాస్ ఎగ్జామినేషన్‌కు కచ్చితంగా హాజరు అవుతారని కమిషన్ భావిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని హెడ్‌వర్క్‌లతోపాటు ఇతర ప్రధాన పనులు జరిగినప్పుడు ఈటల బీఆర్‌ఎసలోనే ఉన్నారు. ఆయనను బీఆర్‌ఎస్ నుంచి పొమ్మనలేక పొగబెట్టారని, ఈటలను విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కమిషన్ భావిస్తోంది. ఈటల సంచలన విషయాలను వెల్లడించే అవకాశాలున్నట్లు రాజకీయవర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. కాగా.. 17న హైదరాబాద్ రానున్న జస్టిస్ పీసీఘోష్.. నెలరోజులపాటు ఇక్కడే బస చేస్తారని సమాచారం. ఫిబ్రవరి నెలాఖరులోగా ఆయన ప్రభుత్వానికి నివేదికను సమర్పించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన విషయం తెలిసిందే..! ఆ బ్యారేజీ నిర్మాణం జరగకున్నా.. పూర్తయినట్లు ధ్రువీకరణ పత్రం ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతిరావు, ఆ పత్రంపై కౌంటర్ సంతకం చేసిన ఎస్‌ఈ, ప్రస్తుత మహబూబ్‌నగర్ చీఫ్ ఇంజనీర్ బి.రమణారెడ్డిపై ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది. కమిషన్ విచారణలో భాగంగా సర్టిఫికెట్లు జారీ చేసిన అధికారులపై ఏం చర్యలు తీసుకున్నారని ఇదివరకే ప్రశ్నించింది. దీంతో.. ఆ ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈఎన్సీ(జనరల్) జి.అనిల్‌కుమార్ ప్రభుత్వానికి లేఖ రాయడం.. అధికారుల వివరాలన్నీ తీసుకుని.. అభియోగాల నమోదుచేస్తూ నీటిపారుదల శాఖ ఇటీవలే జీవోలను జారీ చేసింది. 17వ తేదీన హైదరాబాద్‌కు రానున్న కమిషన్‌కు అధికారులు ఈ పరిణామాలను నివేదించే అవకాశాలున్నాయి.

# కూటమి ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట

**యువత చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలి**

**ఆర్ సి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో టిడిపి నాయకులు మౌర్య రెడ్డి**





కూటమి ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపిట్ట వేసిందని, ఏపీ రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో అన్నమయ్య జిల్లాను క్రీడా హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు టిడిపి నాయకులు మౌర్య రెడ్డి. లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామంలో శివాజీ ఆధ్వర్యంలో ఆర్ సి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో లక్కిరెడ్డిపల్లి టిడిపి మండల నాయకులు యనమల మదనమోహన్,మాజీ ఏపీఐఐసి చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి ల తో కలిసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మౌర్య రెడ్డి అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడ నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ పోటీలను మౌర్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి దోహద పడతాయన్నారు.యువత చదువుతో పాటు క్రీడల్లోనూ మంచి ప్రతిభను కనబరిచాలన్నారు. యువతలో క్రీడా నైపుణ్యం వెలికి తీసేలా మండల స్థాయి టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారికి ప్రైజ్ మనీని కూడా అందజేస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ప్రతి ఒక్కరు కూడా క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని సూచించారు. మండలం వ్యాప్తంగా ఉన్న యువత ఈ క్రికెట్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకొని మండల స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని వారు లక్కిరెడ్డిపల్లి టిడిపి మండల నాయకులు యనమల మదన్మోహన్ ఆకాంక్షించారు.క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 30,000 రెండవ బహుమతిగా 15000 క్యాష్ మనీ యువ నున్నట్లు క్రికెట్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు,క్రీడాకారులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దాంట్ల. మానస పుట్టినరోజు సందర్భంగా అన్నదానం







కాశీనగరం అప్పారావు సర్కిల్, జన సముద్రం న్యూస్, జనవరి: 06 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02 వాస్తవ్యులు దాంట్ల. శంకరయ్య దాంట్ల. పెంచలమ్మ, దంపతుల ముద్దుల కుమార్తె దాంట్ల. మానస పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం (నిత్య అన్నదాన ఆశ్రమం) నందు 06-01-2025 సోమవారం ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చిన దాంట్ల. మానస పుట్టినరోజు సందర్భంగా ఆ తల్లికి ముక్కోటి దేవతల ఆశీర్వాదాలు జీవిత కాలమంతయు ఉండాలని ఉన్నత విద్యావంతులు కావాలని ఉన్నత ఉద్యోగులు కావాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా ప్రత్యేకంగా ముక్కోటి దేవతల ద్వారా ప్రత్యేక ఆశీర్వాదాలు అందించారు. వారి తల్లిదండ్రులకు దాంట్ల. పెంచలమ్మ, దాంట్ల. శంకరయ్య, దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు. పుట్టినరోజు సందర్భంగా అందరి ఆకలి తీర్చిన దాంట్ల. మానస, సోదరి దాంట్ల. సందీప, వారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ముఖ్య గమనిక: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని సేవా భావంతో అన్నదానం చేయదలచిన దాతలు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకంగా తెలిపారు జీవనజ్యోతి ఆనంద నిలయము నందు అన్నదానం చేయదలచిన వారు ఎవరైనా రాజకీయాలకు, కుల మతాలకు, ప్రాంతాలకు, అతీతంగా, నగదు నిషేధ కార్యక్రమం ద్వారా నిత్యవసర సరుకులు అందించి అన్నదానం జరిపించు అవకాశం కలదు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 9703105755, 9030068619, 8501005384, 7893603901 ,9440883354 ,8096480915,7386101853,

# ఉదయం10 గంటలకు కూడా పంజా విసురుతున్న పొగ మంచు

**వాహనదారులకు రహదారులపై రేడియం స్టిక్కర్లు సైతం కనిపించట్లేదు**

**అధికారులు అలసత్వం వహించకుండా ప్రత్యామ్నాయ జాగ్రత్తలు సూచించాలి**

**వాహనదారులు వేగంగా వెళ్లారో తప్పదు భారీ మూల్యం**





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 6 పొగ మంచు మండలంలో 5 రోజుల నుంచి ఉదయం 10 గంటలవుతున్న పంజా విసురుతున్న పొగ మంచు వాహనదారుల కు ఒకటి లేదా రెండు మీటర్ల దూరంలో ఏముందో ఏం వస్తుందో, దట్టమైన మంచు కురుస్తుండడం వలన కనిపించడం లేదు అందువలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి అధికారుల అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదాలు ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు తెలియజేస్తున్నారు రాత్రి 11 దాటితే మంచు ఎక్కువగా కురుస్తుండవల్ల వాహనదారులకు ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు అలాగే రోడ్డుపైన రేడియం స్టిక్కర్ల సైతం కనిపించడం లేదు, ఇంకా ఎదురుగా వస్తున్న మనుషులు కానీ, ఎడ్ల బండ్లు గాని, మూగజీవాలు గాని, వన్యప్రాణులు కానీ రేడియం స్టిక్కర్లు లేనందున అసలు కనిపించవు అందువలన వాహనదారులు నెమ్మదిగా 20 కిలోమీటర్ల వేగంతో వెళ్లాల్సి ఉంటుంది అలాగే అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రాకపోవడం మంచిది ఇక తప్పని పరిస్థితిలో రావాల్సి వస్తే హెల్మెట్ ధరించి, రేడియం స్టిక్కర్లు ఉన్న రైన్ కోట్లు ధరించి చేతులు గ్లౌజులు, కాళ్లకు బూట్లు వేసుకుని వాహనానికి లైట్లు వేసి రెండు వైపులా ఇండికేటర్స్ వేసుకొని వాహనాన్ని నెమ్మదిగా నడపడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని అధికారులు తెలియజేస్తున్నారు మంచు ఎక్కువగా కురుస్తుండడం వలన రైతులు వేసుకున్న టువంటి, కంది అనప, పెసర, మామిడి వచ్చినటువంటి పూత మంచు కారణంగా రాలిపోవడం లేదా పూత నల్లగా అయిపోవడం జరిగింది ఈ విధంగా రైతులకు కూడా మంచు ఎక్కువ నష్టం చేస్తుంది కూలీ పనులకు వెళ్లే వాళ్ళు సైతం ఉదయాన్నే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఏదేమైనప్పటికీ మంచు తగ్గేంతవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండడం వలన ఆరోగ్యంతో పాటు ప్రమాదాలు కూడా జరగకుండా అరికట్టవచ్చని అధికారులు చెప్తున్నారు



# భగత్ సింగ్ కాలనీకి రోడ్లు వేయాలి

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

జీలుగుమిల్లి మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీకి సిసి రోడ్లు వేయాలని సిపిఎం జీలుగుమిల్లి కమిటీ డిమాండ్ చేసింది సోమవారం కాలనీ కమిటీ కాలనీ కార్యదర్శి వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది సమావేశంలో జీలుగుమిల్లి కార్యదర్శి అప్పారావు పార్టీ మండల కమిటీ సభ్యులు కొండలరావు మాట్లాడుతూ మండల కేంద్రం దీనికి మళ్ళీ పంచాయతీ పరిధిలో అన్ని కాలనీలకు కోటి రూపాయలకు పైగా సిసి రోడ్లు వేయటం అభినందన ఏమన్నారు భగత్ సింగ్ కాలనీ మాత్రం విస్మరించి వివక్ష చూపటం అన్యాయమన్నారు భగత్ సింగ్ కాలనీ గ్రామానికి చివర్లో100% పేదల నివసిస్తున్న కాలనీ అన్నారు ఈ కాలనీ పై వివక్ష చూపి ఒక్క రోడ్డు కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు జీలుగుమిల్లి సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో సమస్యల వలన రోడ్లు సర్వే చేసి 22 రోడ్లు గ్రామసభలో తీర్మానం పెట్టడం జరిగిందన్నారు వాటిలో అత్యధిక శాతం రోడ్లు మంజూరైనప్పటికీ భగత్ సింగ్ కాలనీకి ఒక్క రోడ్డు కూడా ఇవ్వకపోవడం దారుణం అన్నారు ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి భగత్ సింగ్ కాలనీకి విద్యుత్ స్తంభాలు సిసి రోడ్లు డ్రైనేజీలు వెంటనే నిర్మించాలని వారు కోరారు ఈ సమావేశంలో కాలనీ నాయకులు సూర్య కుమారి బిరా మనీ రామకృష్ణ సీత తదితరులు పాల్గొన్నారు



## చట్టం ఎవ్వరికీ చుట్టం కాదు,

## తప్పు చేసిన ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదు : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 6.మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోషించిన ఆకు రౌడీలకు శిక్షపడేలా చర్యలు చేపడతామని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కారంపూడి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం ఎవరికి చుట్టం కాదు.. తప్పులు చేసిన ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదు అంటూ అయన అన్నారు. టిడిపి కార్యకర్తలు సహనం ఓర్పుతో ఉంటుంటే.. వైసిపి పార్టీలో కొంతమంది మీరు ఏం చేయలేరు అంటూ పోస్టులు పెట్టినవారికి .. త్వరలో బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఓర్పుతో.. ఉంటున్నామని తెలియజేశారు. తురక కిషోర్ ని చట్టం వదిలిపెట్టదు అంటూ తెలిపారు. కాబట్టి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమన్వయం పాటించి.. అభివృద్ధికి తోడ్పడాలంటూ ఆయన కోరారు. అలాగే ఒప్పిచర్ల గ్రామానికి చెందిన చిరుమామిళ్ల శ్రీకాంత్ రాష్ట్రంలో అతని ఏంటో తెలియని ఎమ్మెల్యేలతో ... ఫోటోలు దిగి.. వారు మాకు బాగా పరిచయం అంటూ అమాయక ప్రజలకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మాయ మాటలు చెప్పి .. డబ్బులు వసూలు చేస్తున్నారు అంటూ ఆయన అన్నారు. కాబట్టి అమాయక ప్రజలు ఎవరు అతను మాట నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దు అంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగులూరి.పుల్లయ్య , షేక్ నన్నేషా, నీళ్ల అంజయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.



## కాకతీయ న్యూస్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జనవరి 6.

మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తి లోని తన క్యాంపు కార్యాలయంలో కాకతీయ న్యూస్ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాకతీయ న్యూస్ దినపత్రిక రిపోర్టర్ పాగళ్ళ చంద్రశేఖర్ , జనసముద్రంన్యూస్ దినపత్రిక రిపోర్టర్ బి. హనుమంతరావు పాల్గొన్నారు.

## తురకా కిషోర్ అరెస్ట్ లో సాగర్ ఎస్ ఐ దూకుడు



విజయపురిసౌత్: జనసముద్రం న్యూస్, జనవరి 6.

నాగార్జున సాగర్,విజయపురిసౌత్ ఎస్ ఐ షేక్ మహమ్మద్ షఫీ పిన్నెల్లి అనుచరుడు తురకా కిషోర్ ను పట్టుకోవడం లో దూకుడు ప్రదర్శించారు.గత 7 నెలలుగా తురకా కిషోర్ ఆచూకీ దొరకక పోలీసులు తీవ్ర విమర్శలు పాలవుతున్న తరుణంలో విజయపురిసౌత్ ఎస్ ఐ షేక్ మహమ్మద్ షఫీ ఆ బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు.గత రెండు వారాలుగా తురకా కిషోర్ ఆచూకీ కోసం ఆయన తీవ్రంగా శ్రమించాడు.ఇలాంటి ఆపరేషన్ల ను ఛేదించడం షఫీ కి వెన్నతో పెట్టిన విద్య.తురకా కిషోర్ కోసం ఎస్ ఐ షఫీ ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసుకొని ఆపరేషన్ మొదలుపెట్టారు.ముద్దాయిని ఎలాగైనా అరెస్ట్ చేయాలని గత నాలుగు రోజుల క్రితం ఎస్ ఐ హైదరాబాద్ బయలుదేరాడు.తురకా కిషోర్ కోసం మాటు వేసి సినిపక్కీలో అరెస్ట్ చేశాడు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం గా మారిన కేసులో పిన్నెల్లి ప్రధాన అనుచరుడు తురకా కిషోర్ ను అరెస్ట్ చేయడంతో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఎస్ ఐ మహమ్మద్ షఫీ పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.




## మరో ఎన్నికల హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు : యూనిట్ ఇన్చార్జ్ రొండి ఆంజినేయులు




జనసముద్రంన్యూస్, జనవరి 6, వెల్దుర్తి.ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీ అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 1కోటి 43 లక్షల పేద కుటుంబాలకు 25 లక్షల వరకు ఆరోగ్య భీమా కల్పించే పథకాన్ని ఏప్రిల్ 1 నుంచి కూటమి ప్రభుత్వం అమలు చేయనున్నట్లు వెల్దుర్తి మండల యూనిట్ ఇన్చార్జ్ రొండి ఆంజినేయులు తెలియజేశారు.



## భారతీయ జనతా పార్టీ మాచర్ల పట్టణ అధ్యక్షునిగా ఓర్సు క్రాంతి కుమార్.

జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 6.

భారతీయ జనతా పార్టీ మాచర్ల పట్టణ అధ్యక్షునిగా ఓర్సు క్రాంతి కుమార్ ను ఎన్నుకున్నట్లు మాచర్ల పట్టణ బిజెపి సంస్తాగత ఎన్నికల అధికారి జెవిశెట్టి బ్రహ్మయ్య తెలిపారు. మాచర్ల పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన ఓర్సు క్రాంతి కుమార్ మాట్లాడుతూ మాచర్ల పట్టణం లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాన్ని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన బిజెపి మాచర్ల నియోజకవర్గ కో కన్వీనర్ పోకూరి కాశీపతి ,బిజెపి పల్నాడు జిల్లా కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ బొగ్గవరపు మస్తాన్ రావు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు, మారం వంశీకృష్ణ, యేచూరి సురేశ్ కుమార్ లకు కృతఘ్నుతలు తెలిపారు.



## ఎమ్మెల్యే జయరాం,ని పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ ని కలిసిన పామిడి టిడిపి మైనార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్ జనవరి 6 ( పామిడి )

గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ను,ఆలూరు లో వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఇరువురికి పూలమాలతో సత్కరించి న పామిడి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మైనారిటీ అధ్యక్షుడు కొట్టం మాలిక్, మాజీ కౌన్సిలర్ తేల్ భాష,బి సి బాషా, మన్సూర్ , బెల్గాం షేక్షా,మరియు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం ఆటో యూనియన్ అధ్యక్షునిగా చల్లూరి వేణు ఏకగ్రీవ ఎన్నిక



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జనవరి6:

సూరారం గ్రామంలోని ఆదివారం జరిగినటువంటి ఆటో యూనియన్ ఎలక్షన్ లో ఆటో యూనియన్ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా చల్లూరి వేణు అధ్యక్షుడు అనుకున్నట్లుగా తెలిపారు సూరారం గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షులుగా గుండేటి లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు కుర్ర వెంకటేష్ కార్యదర్శి వేముల రమేష్ కోశాధికారి మోటం చంద్రమౌళి ప్రచార కార్యదర్శి ఎండి ఇమ్రాన్ కమిటీ సభ్యులు చల్లూరి సదానందం వేముల సదాశివుడు ఎంజాల సంపత్ గాజుల భాస్కర్ గడ్డం అశోక్ కుర్ర మహేందర్ ఎన్నుకున్నట్లుగా తెలిపారు



## డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే కుమ్మంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లో మహాత్మా గాంధీ బాలికల గురుకుల జ్యోతిరావు పూలే పాఠశాల సందర్శించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గార్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వసతి గృహాలలో విద్యార్థులతోభోజనం చేసి వసతులు ఎట్లా ఉన్నాయని తెలుసుకొని మెరుగైన భోజనం వసతులుపర్యవేక్షణ చేసిన రాబోయే రోజుల్లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకొస్తాం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తాం ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే గారికి అలాగే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శాలువతో సన్మానం కాంగ్రెస్ సేవ దళ్ ఆధ్వర్యంలో. రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ భువనగిరి టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్ డీసీసీ కార్యదర్శి %ఎం% మజార్ బోనగిరి వెంకటరమణ మార్కెట్ డైరెక్టర్ తాడూరు నరసింహ మాజీ బ్లాక్ ప్రెసిడెంట్ బైశెట్టిరవీందర్ సేవాదళ్ జిల్లా నాయకులు లోక్ దాస్ ఉప్పలయ్య బాలచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు పరిశీలించిన పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిలి భువనగిరి పట్టణం లోని స్థానిక 9వ వార్డ్ సర్దార్ కాలనీ లో దాదాపు 21.50000/- లక్షలు రూపాయలు తో నిర్మాణం చేపట్టిన పనులు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు వార్డ్ ఇంచార్జి కూర వెంకటేష్ పనులు పరిశీలించడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడు తు పట్టణ అభివృద్ధి కృషి చేస్తున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి గారికి వార్డ్ ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో రోజులు నుండి పెండింగ్ పనులు ఎమ్మెల్యేగారి కృషి తు చక చక సగడం సంతోషకరం తెలిపారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. ఈరాపాక నర్సింహా. సలాద్దీన్. దర్గాయి హరి ప్రసాద్. మంగ ప్రవీణ్. కొల్లోరి రాజు. నర్సింగ్ రావు. సాయి కుమార్. రమేష్. గోపాల్. శ్రీనివాస్. సురేష్. రాజు. విజయ్ కుమార్. బెండ శ్రీకాంత్. మజర్. కల్యా నాగరాజు. హీరకర్ రమేష్. పాల్గున్నారు.



## జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ

### జిట్టా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పాల్గొని ఘన నివాళులర్పించాలి

### జిట్టాన్న విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి. 06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఈ నెల 12 న భువనగిరి పట్టణంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు,భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలక్రిష్ణా రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించి,మీడియా సమావేశంలో మాట్లాడిన జిట్టాన్న విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు చీలుగురి సత్తి రెడ్డి,రత్నపురం శ్రీనివాస్,శీలం క్రాంతి రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా భువనగిరి నియోజకవర్గ ప్రజలు పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్,దండెబోయిన నవీన్,దర్గాయి గణేష్,నర్సింహ,బరిగే శంకర్,అర్జున్ రెడ్డి,సతీష్, నీల భాను,రాజు యాదవ్,మందడి రాజు,చేగూరి వంశి,వేమన్ రెడ్డి,యాస సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన స్థలాన్నివాటిక కాపాడాలని కలెక్టర్లకు వినతిపత్రం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, తుక్కాపురం గ్రామ సర్వే నెం. 113లో 1.20గుంటలు గల స్మశాన వాటిక ను సుమారు 100 సంవత్సరాలనుండి ఎస్సి, బిసి లకు స్మశాన వాటిక కలదు ఆ స్మశాన వాటికలో అన్ని కులాలకు సంబందించిన 120 పైగా గోరిలు, సుమారు 200 బొందలు పతి పెట్టినారు. ఆ స్మశాన వాటికలో ఉన్న గోరిలను బొందలను స్మశాన వాటిక కు వెళ్లే దారి ని సైతం గత రెండు రోజుల క్రితం 2 3 జెసిపి ల తో రాత్రికి రాత్రే స్మశాన వాటిక పక్కన గల పట్టాదారు క%శీ%ంం దయాకర్ మరియు ఇతని కుమారుడు దినేష్ అక్రమంగా నెల మట్టం చేసి, దారిని చెడ కొట్టినారు కావున ఎస్సీబీసీ లకు సంబందించిన గోరిలను, బొందలను ధ్వంసం చేసి నామరూపాలు లేకుండ చేసి స్మశాన వాటిక దారిని చెడా కొట్టిన కంటం దయాకర్, కంటం దినేష్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని అలాగే మా గ్రామానికి సంబందించిన అదే స్మశాన వాటిక స్థలం చుట్టూ కడిలు నాటించి స్మశాన వాటిక దారికి హద్దు రాళ్లు పెట్టించాలని జిల్లా కలెక్టర్ భువనగిరి మండల తహసీల్దార్ గారికి, భువనగిరి మండల ఎంపీడీఓ , భువనగిరి రూరల్ సీలి గ్రామ ప్రజలందరూ పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రంలో జనగాం పాండు మండల అధ్యక్షులు ),మాజీ సర్పంచ్ పుట్ట వీరేష్, నోముల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమాస సత్యనారాయణ, రాసాల మల్లేష్, ఏడుమేకల మహేష్, జనగాం మహేష్,ముంత సతీష్,రత్నపురం శ్రీనివాస్,కొల్లోజు వెంకటాచారి,జనగాం సత్తయ్య, నల్లమాస రవి, ఏలకొండ



ప్రవీణ్ రెడ్డి, భువనగిరి నగేష్, రత్నాపురం వెంకటేష్, కోలా ఉప్పలమ్మ, రాళ్లబండి నర్సింహా చారీ, ఎదునూరి వెంకయ్య, ఎదునూరి చంద్రపాల్, రత్నపురం స్వామి, గొప్పగాని బిక్షగ్జాపతి, రాచకొండ కుమార్, జనగాం అశోక్, నల్లమాస వేణు,సంపంగి నర్సింహా, జనగాం యాదయ్య, ఎదునూరి రవి, నల్లమాస చంద్రయ్య, కాసాని వెంకటేష్,రాసాల రాజు, రొండ్ల నర్సింహా, ఇంద్రవెల్లి సత్యరాజు, రాసాల శ్రీశైలం, జనగాం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ ఫ్యాన్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

దామరచర్ల మండలం.జనవరి 6.(జనసముద్రం న్యూస్):మండల పరిధిలోని వాడపల్లి గ్రామంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి యూసఫ్ మరియు మిర్యాలగూడ పట్టణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఇండ్ల గణేష్ పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు,అనంతరం వారు మాట్లాడుతూ చలనచిత్ర నటుల అభిమానులు సేవా దృక్పథంతో ఉండి సమాజ సేవ చేయాలని నిరుపేదలను ఆదుకోవడంలో ముందు ఉండి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర నాయకులు చిల్లంచర్ల గోపికృష్ణ,దాచేపల్లి మండల ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఖాసుమల్లి,మండల అధ్యక్షులు పర్వేజ్,షైక్ శిలార్ వలి,యండి మతీన్,ఆర్ వంశీ,షైక్ జానీ,వాసం శెట్టి సైదులు,గోపి, ప్రసాద్,నాగుల్, అఫ్రోజ్,ఖదీర్,గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నటరాజ సన్నిధికి కూచిపూడి నృత్య కళాకారిణి.

జనసముద్రం జనవరి 6 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.



దివ్య క్షేత్రమైన భద్రాచలం కు చెందినప్రముఖ కూచిపూడినృత్యకళాకారిణి శ్రీమతి ఉప్పులూరి. వరలక్ష్మిగారు అనారోగ్యం తోమృతి చెందడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తు నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ శర్మ తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంతోమందికి నృత్యం నేర్పించిన వరలక్ష్మి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తమ శిష్యులతో వేల సంఖ్యలో నృత్య ప్రదర్శనలు నిర్వహించి అనేకమంది పెద్దల ప్రశంసలు పొందారని, శ్రీరామ దివ్య క్షేత్రంలో నివాసం ఉంటూ కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొని ధన్యులయ్యారని రవికుమార్ శర్మ పేర్కొన్నారు.వరలక్ష్మి మృతితో ఈ ప్రాంత కళాకారులు తీవ్ర మనోవేదన చెందా రని, శ్రీరాముని పాదాల చెంత మృతి చెందిన వరలక్ష్మి నటరాజ సన్నిధికి చేరుకున్న వరలక్ష్మి గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్రఅధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ తెలియజేశారు.ఓంశాంతిశాంతి శాంతిహి



## గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణాన్ని ఆపండి రైతుల నుండి డిమాండ్.

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండ తండా తండవాసుల సన్నకారు, చిన్నకారు రైతుల భూములు గ్రీన్ఫీల్డ్ రోడ్డులోని భూములను కోల్పోవడం జరుగుతుంది కనుక ఈ రోడ్డును వెంటనే నిలిపివేయాలన్ని రైతుల నుండి వ్యతిరేకత రావడం జరిగింది.సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్. మరియు కందుకూరు రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ. ఆమనగల్ ఎమ్మార్వో.కి తమ బాధలను వినిపించడం జరిగింది. వెంటనే గ్రీన్ ఫీల్డ్ సర్వేను ఆపివేయాలని కోరడం జరిగింది.గ్రీన్ ఫీల్డ్ రోడ్డు మా కొంత భూమిని కోల్పోవడం జరుగుతుంది కనుక మాకు ఉన్నది అరకొర భూమి కోల్పోవడంతో మా జీవన ఉపాధికి ఆటంకం కలుగుతుంది కనుక వెంటనే ఈ రోడ్డుని లేదంటే గవర్నమెంట్ ల్యాండ్ నుండి 201 సర్వే నెంబర్ గవర్నమెంట్ ల్యాండ్ లో ఈ రోడ్డుని మళ్లీ వేయాలని రైతుల కోరడం జరుగుతుంది.

తమ భూములను బలవంతంగా తీసుకుని నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ ఆకుతోటపల్లి, సాకిబండతాండ, మాలేపల్లి పట్టణంలోని కలెక్టర్,ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయంలో మెమరండం రైతులు అందించారు . ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి పచ్చని పంటపొలాలను రాష్ట్ర ప్రభుత్వం గుంజుకుంటుందని, ఈ వెంటనే నిలిపివేయాలి రైతులు తెలిపారు. కాని అధికారులు పట్టించుకోకుండా ల్యాండ్ సర్వే వెంటనే నిలిపివేయాలని రైతుల భూములను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల భూమిలో నుండి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వెయ్యనీయమని రైతులు కరాకండిగా చెప్పడంతో అధికారులను ఆపాలని, లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు మణిపాల్, బోడ్యి, చందర్,పాండు, రవిరాథోడ్, విజేందర్, రాజా, వినోద్, గోపి,శివరాం, కుమార్ తదితరులు పాల్గోన్నారు




## రాచకొండ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్ పరిశీలించిన కమిషనర్ సుధీర్ బాబు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ ఈ రోజు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## ఒకే జెండా ఒకటే అజెండా, 45 సంవత్సరాలుగా ఒకే పార్టీ జెండా మోస్తున్న అరుదైన వ్యక్తి

### రాష్ట్రాలు మారిన ప్రభుత్వాలు మారిన ఒకే పార్టీలో ఉంటూ సాగిపోతున్న వైనం

### నాయిని రాయమల్లు యువతకు ఎంతో పూర్తిగా నిలుస్తున్న వైనం



ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 6 జనసముద్రం న్యూస్

జన్నారం మండలంలోని బాదం పెల్లి గ్రామంలో నాయిని రాయమల్లు అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే నాయిని రాయమల్లు అనే సిద్ధాంతాన్ని యువతకు చూపిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎంపీటీసీగా పనిచేసి 45 సంవత్సరాలు ఒకే పార్టీలో ఉంటూ రాష్ట్రాలు మారిన ప్రభుత్వాలు మారినా ఎంతో చైతన్యగా పట్టుకున్న జెండాను మాత్రం మార్చలేదు 45 సంవత్సరాలుగా ఒకే పార్టీలో ఉంటూ రాబోయే యువతరానికి మనం చేసే అభివృద్ధి మాత్రమే గుర్తుండాలి కానీ మనం మోస్తున్న జెండా మనసులో ఉంటే చాలు అంటూ మండల ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఉమ్మడిరాష్ట్రంలో1980 లో కాంగ్రెస్ పార్టీ కండువా భుజస్కందాలపై వేసుకున్న నాటినుండి నేటి వరకు ఒకే జెండాతో ఒకే పార్టీతో నిలవడం అంటే అతీయో శక్తి కాదు ఇప్పుడున్న కాలంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి చీమ చిటుక్కుమన్న సమయంలోనే మారుతున్న నాయకులు ఉన్న ఈ రోజుల్లో అలాంటి గొప్ప వ్యక్తి మన జన్నారం మండలంలో ఉన్నందుకు చాలా గర్వంగా ఉంది అంటూ మండల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి నాయకులు చాలా అరుదుగా ఉంటారని కొనియాడారు. ఇలాంటి నాయకులకు పార్టీలో అత్యున్నత పదవి ఇచ్చి ఇంకా మెరుగుపడేలా యువతకు స్ఫూర్తినిచ్చేలా ముందుకు సాగేలా కాంగ్రెస్ పార్టీ ముందుండి నడిపించేలా లాంటి పదవి ఇస్తే ఎంతో బాగుంటుంది అని మండల గ్రామ ప్రజలు నాయకులు కోరుకుంటున్నారు.




## ఉమ్మడి నల్గొండ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2025 దేదీప్య విద్యార్థుల ప్రతిభ

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి. 06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలోని స్థానిక జీనియస్ హైస్కూల్లో ఛాంపియన్షిప్ లో దేదీప్య స్కూల్ కి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం దేదీప్య విద్యార్థులు వివిధ డివిజన్స్ లో బంగారు,వెండి పథకాలు సాధించారు.జి.చరణ్ రాజ్ బ్రోంజ్ మెడల్,యు.మధుప్రియ గోల్డ్ మెడల్,శ్రేష్టిత గోల్డ్,నవదీప్ గోల్డ్,సతీష్ సిల్వర్ మెడల్,భరద్వాజ్ సిల్వర్,వేద శ్రీ సిల్వర్,భవ్య సిల్వర్ మెడల్ సాధించారు.ఈ విద్యార్గులందరినీ స్కూల్ ప్రిన్సిపాల్ శేషగిరిరావు మరియు డైరెక్టర్ రంగారావు మెడల్స్ లో సత్కరించారు.తైక్వాండో నేర్చుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.మానసికంగా శారీరకంగా బలపడతారు.ఇలాంటి పరిస్థితులైన వాళ్ళు తట్టుకొని నిలబడతారు.ఈనాటి విద్యార్థులకు ఇది చాలా అవసరమని శేషగిరిరావు అన్నారు.వీరితోపాటు కోచ్ ఓరుగంటి రవికుమార్ పాల్గొన్నారు.

## రామావతారంలో దర్శనమిస్తున్న భద్రాద్రి సీతా రాముడు.



జన సముద్రం జనవరి 6 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.
భద్రాద్రి దివ్య క్షేత్రంలో నిర్వహిస్తున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా ఈరోజు సప్తమి సోమవారం నాడు శ్రీరామావతారంలో భక్తులకు శ్రీ సీతారామచంద్రస్వామి వారు దర్శనం ఇస్తున్నారు. శ్రీరామావతారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి ఉభయ తెలుగు రాష్ట్రాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగించే విధంగా ఆశీర్వదించాలని భక్తులు స్వామివారిని వేడుకొన్నారు. జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ భక్తులు పెద్ద పెట్టున నినదించారు.

## ఆల్ఫోర్స్ జీనియస్ హై స్కూల్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

### బీసీ అజాది స్టూడెంట్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 6 హుజురాబాద్)



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ హైస్కూల్ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా 2023-24 విద్యా సంవత్సరం ముగియకముందే 2025-26 విద్యా సంవత్సరం అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఆల్ఫోర్స్ జీనియస్ హైస్కూల్ పాఠశాల మీద చర్యలు తీసుకొని పాఠశాల యొక్క గుర్తింపు రద్దు చేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ కి పిర్యాదు చేయడం జరిగింది. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా హోల్డింగ్స్ మరియు ఫ్లెక్స్ పెట్టిన బోర్డ్స్ వెంటనే తొలిగించి చర్యలు తీసుకోవాలి అని పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, అభిషేక్,అజయ్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు





## చిన్నశంకరంపేట మండలంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 6 మెదక్ జిల్లా:ఈరోజు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మరియు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గారి జన్మదినము సందర్భంగా శంకరంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు ఆధ్వర్యంలో కార్యకర్తల తో కేక్ కట్ చేయించడం జరిగింది అనంతరం వారు మాట్లాడు తూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మరిన్ని ఉన్నత పదవులను అధి రోహించాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు విద్యార్థి యువజన నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా నిధుల కోతపై నిరసనగా రాస్తరోక నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

జనసముద్రం న్యూస్ శంకరంపేట మండలం జనవరి 6 మెదక్ జిల్లా
రైతు భరోసా విధానంపై టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు చిన్న శంకరంపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పట్లూరి రాజు ఆధ్వర్యంలో చేగుంట మీదక్ రహదారిపై రాస్తూరోకో నిర్వహించారు. ఎన్నికల్లో ఎకరానికి 15000 ఇస్తానని చెప్పి ఇప్పుడు రూ. 12000 కుదించడం పై బిఆర్ఎ శ్రేణులు రైతులు నిరసన చేపట్టారు.



## బాల్య స్నేహితుడి కుటుంబానికి చేయూత

చిగురుమామిడి. జనసముద్రం న్యూస్ జనవరి 6: స్నేహితుడి కుటుంబానికి చేయూత. కరీంనగర్ చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దరిపల్లి రవి కుమార్ అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.రవి బాల్య స్నేహితులు,పదవ తరగతి బ్యాచ్ స్నేహితులందరూ కలిసి 1,10,500 ఒక లక్షా పది వేల ఐదు వందల రూపాయలు సమీకరించి సోమవారం రవికుమార్ కుటుంబానికి అందజేశారు.ఆ ఆర్థిక మొత్తాన్ని రవి కుమార్తె మహన్విత (4) పేరుమీద ప్రధానమంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేశారు.దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని డిపాజిట్ చేయడం పట్ల రవి కుమార్ కుటుంబ సభ్యులు,గ్రామస్తులు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కత్తుల ప్రశాంత్, పెండ్యాల కిరణ్, పోస్టుమాస్టర్ ఎమ్మిడి హైమత్, రవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రైతు భరోసా వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ రాస్తారోకో

**కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**

**-భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల శాఖ డిమాండ్**





యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధిొ:జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రతీ రైతుకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15,000 ఇస్తామని హామీ ఇచ్చి,నేడు అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 2 పంటలకు రైతులకు సహాయం అందించక పోగా ఇప్పుడు ఎకరాకు రూ.12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం రైతులకు మద్దతుగా సోమవారం రోజున భువనగిరి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల రూపాయలు మరియు కౌలు రైతులకు మరియు రైతు కూలీలకు పెట్టుబడి సాయం చేయాలని లేనియడల రైతుల పక్షాన పోరాటం చేస్తామని,మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం రోజున భువనగిరి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య,నాయకులు జడల యాశీల్ గౌడ్,పోల ప్రవీణ్ కుమార్,ఆల్వా లింగారెడ్డి,పొట్టన్నగారి శివ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను వాహనదారులు పాటించాలి

**హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వాహనదారులకు గులాబీ పూలు ఇచ్చి విద్యార్థుల వినూత్న అవగాహన**

**హుజురాబాద్ టౌన్ సిఐ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం**






(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 6 హుజురాబాద్)
ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని హుజురాబాద్ టౌన్ సీఐ తిరుమల గౌడ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పాఠశాల విద్యార్థుల సహకారము తో ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు అవగాహన కల్పించారు. జమ్మికుంట-కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండా వస్తున్న వాహనా దారులను ఆపి గులాబీ పూలను ఇచ్చి.. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలంటూ వినూత్నంగా గులాబీ పూలు ఇచ్చి అవగాహన కల్పించారు.అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు అవే మనల్ని రక్షిస్తాయని,విద్యార్థులు వాహనదారులకు సూచనలు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ ను వివరించడం హర్షనీయమన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ నిబంధనల ప్రకారంగా వాహనాలను నడపాలని సూచించారు. అతివేగం అజాగ్రత్తగా నడిపి కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దని సూచించారు. వాహనాల వెంట ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, మద్యం సేవించడం ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం చేయరాదని సూచించారు.

# మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్**



యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.6,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటి ఆధ్వర్యంలో మిషన్ భగీరత ఎస్ఈ కార్యాలయం ముందు నిరసన చేసి డిఈ కి,మేఘా ఆఫీస్ ఇంచార్జి లకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కనీస వేతనం ప్రభుత్వమే నేరుగా బ్యాంక్ ద్వారా 26 వేలు ఇవ్వాలని,వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.రోజు రోజుకు నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని,పిల్లల చదువులు,అవసరాలు పదివేల రూపాయలతో తీరే పరిస్థితి లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ప్రమాద బీమా సౌకర్యం 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి హెచ్.మల్లేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు,సంపత్ కుమార్,కుమార స్వామి,నాయకులు ఉపేందర్ ,మహేష ,శ్రీకాంత్, చంద్రయ్య,వి.జంగయ్య,చంద్రయ్య మైసయ్య,లింగస్వామి పరశురాములు, కుమార స్వామి జంగయ్య,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ.ఎర్రోళ్ల శ్రవణ్

**కోతులనడుమ గ్రామ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు ధన్యవాదాలు.**

**సంక్రాంతి పండగను ముగ్గుల పోటీతో సంప్రదాయాన్ని మరింత ముందుకు తీసుపోతున్న కాంగ్రెస్ పార్టీ.**

**ముగ్గుల పోటీతో కోతులనడుమ ఆడపడుచుల ఆనందాల వెల్లువ.**





జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జనవరి6: తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు రానన్నా సంక్రాంతి పండుగ సందర్భంగా ఈరోజు ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ ప్రారంభించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎర్రోళ్ల శ్రవణ్ మాట్లాడుతూ ముగ్గు అనేది ఇంటి వాకిలి,ఇంటి లోపలా అందంగా అలంకరించు ప్రాచీన కాలం నుండి వస్తున్న భారతీయ సాంప్రదాయం.దీన్ని ఉత్తర భారతదేశంలో రంగోలి అని పిలుస్తారు.సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు పల్లెల్లోను,పట్టణలలోను సాధారణంగా నిర్వహిస్తారు.రథం ముగ్గు సంక్రాంతి ముగ్గులలో విశేషమైనది.మన గ్రామంలో జరిగిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు ఆకాశంలో చుక్కలను నేలకు దించారు.తమ వేలికొనలతో ఒక్కో చుక్కను కలుపుతూ రమణీయమైన రంగవల్లులను తీర్చిదిద్దారు.కొందరు సామాజిక స్పృహను జోడించారు.మరికొందరు సంక్రాంతి విశిష్టతను,తెలుగు సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా పలువురు వేసిన ముగ్గులు చూసేవారిని ఆకట్టుకునే విధంగా ఉన్నాయన్నారు. పోటీలో పాల్గొన్న మహిళలందరికి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల చైతన్య యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్, ఎర్రోళ్ల శ్రీపతి మొగిలి.ఎర్రోళ్ల సురేష్ మాజీ సర్పంచ్ బోయినపల్లి రజిత దేవేందర్ రావు మంద సుమన్ జీవన్, ఆశిష్,గ్రామ కార్యదర్శి లావణ్య, కింసారపు పుష్ప,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎదురుగట్ల రాజేష్,మహిళా సంఘాలు ఆశ వర్కర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో కళాకారుల ఆట,పాట



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 6 ) సోమవారం రోజు కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలలో భాగంగా ఆర్టీసీ కంట్రోలర్స్ మరియు డ్రైవరర్ల సమక్షంలో సాంస్కృతిక సారధి కళాకారులు “వేగం వద్దు నెమ్మది ముద్దు అన్నో డ్రైవర్ అన్న అతివేగం కన్నా ప్రాణం మిన్న అన్నో డ్రైవర్ అన్న భార్య పిల్లలు పిల్లలు ఆగమయితారు అన్న డ్రైవర్ అన్న” అంటూ పాటలు పాడుతూ ఆర్టీసీ కార్మికుల జీవన విధానం పై కొత్త కొత్త పాటలు ఆకట్టుకున్నారు ప్రతి ఒక్కరు కూడా ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా తలకు హెల్మెట్ ధరించాలని కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని వివరించారు ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనాలకు తప్పనిసరిగా సరియైన పత్రాలు ఉండాలని వివరించారు కార్యక్రమంలో కళాకారులు దుర్గం మురళి, పొద్దుపొడువు శంకర్,ఖైరి తిరుపతి,గొల్లపల్లి శ్రీకాంతాచారి,పుల్ల శ్రవణ్, చిలుమల రాధా, పంతంగి అర్చన,గసికంటి సంధ్య,సోనీ పటేల్, కంసాని ఉదయ ఆర్టీసీ కార్మికులు మరియు ప్రయాణికులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం07,జనవరి,2025

## కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై భాజపా నాయకుడు రమేశ్ బిధూడీ వ్యాఖ్యలను ఖండించిన గాంధారి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తూర్పు రాజు



జనసముద్రం న్యూస్ జనవరి 05
కాంగ్రెస్ఎంపీ. ప్రియాంకాగాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూడి ప్రచారంలో వెంటనే క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు తూర్పు రాజు గారు డిమాండ్ చేశారు "అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రియాంకాగాంధీ బుగ్గల్లా తీర్చి దిద్దుతాం" అని బీజేపీ నేత వ్యాఖ్యానించారు.ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలనిలేనిపక్షంలోఆందోళనచేస్తామనిఆయన తెలిపారు. బీజేపీ నాయకుల కు మహిళలను కించపరచడం అలవాటు గా మారిందని ఆయన విమర్శించారు.

## ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన మేకల అశోక్ కుమార్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, జనవరి 06 జనసముద్ర న్యూస్
తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో 2016 హక్కు చట్టం ప్రకారం 5% శాతం దివ్యాంగులకు అవకాశం కల్పించాలని తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఫకీర్ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు లింగమ్మ నాగమణి భాగ్య రవీందర్ రెడ్డి వెంకటేష్ రషీద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు 5% రిజర్వేషన్ కల్పించాలి

### -వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు నాగరాజు ముదిరాజ్



యాదాద్రి భువనగిరి జిల్లా
జనవరి.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలని,తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ముదిరాజ్ గారు కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 5% రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి.సూచిక:01) ఏఐసీసీ జాతీయ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేజీ నంబర్ 8 లో అంశం 8 స్థానిక సంస్థల వికలాంగులకు ప్రాతినిధ్యం హామీ 02) ఛత్తీస్గఢ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో సవరణ చట్టం 20 ఆఫ్ 2019 రాజస్థాన్,4 ఆఫ్ 2021.పై విషయం సూచిక 1,2 ప్రకారం స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రతినిత్యం కల్పించుటకు సంపూర్ణ సమ్మతి కలిగి ఉన్నందున జాతీయ వికలాంగుల సమాజం కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్నది.అదే క్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు 5% రిజర్వేషన్లను కల్పించాలని వికలాంగుల సంఘాలన్నీ కోరుతున్నాయి.మీరు ఇతర బడుగు బలహీన వర్గాలకు ఇస్తున్న రిజర్వేషన్ ప్రకారం వికలాంగులకు 5% కోటా ఇస్తే 12000 పైగా వికలాంగులకు రాజకీయ సాధికారత కల్పించి,మీ నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది కావున వెంటనే చట్ట సవరణ చేసి స్థానిక సంస్థల్లో అన్ని హోదాల్లో పంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు ఎంపీటీసీ,జెడ్పీటీసీ మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్లు మేయర్లు కార్పొరేటర్లు కో ఆప్షన్ మెంబర్లుగా అన్నింట్లో 5% ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతున్నాము.

## డిండిలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం



జనసముద్రం జనవరి 06: డిండి : నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఆరవ తరగతి మరియు7 నుండి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు,ఆరవ తరగతిలో 100 సీట్ల కొరకు, 7నుండి10 తరగతికి మిగిలిన సీట్ల కొరకు ఈనెల 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ దోమ నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 23వ తేదీన రాత పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.పాఠశాల మరియు కళాశాల యొక్క ప్రత్యేకతలు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన,విశాలమైన తరగతి గదులు,ఉచిత పాఠ్య పుస్తకాలపంపిణీ,యూనిఫామ్స్అందించడంజరుగుతున్నట్లు తెలియజేశారు. అధునాతనమైన సైన్స్ లాబ్,ప్రొజెక్టర్ రూంలు,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు చేపట్టాలి



జనసముద్రం న్యూస్, జైపూర్ జనవరి 6:
సింగరేణి ప్రభావిత గ్రామమైన టేకుమట్ల గ్రామపంచాయతీలోవివిధఅభివృద్ధిపనులకుసంబంధించి న వినతి పత్రం శ్రీరాంపూర్ సింగరేణి జనరల్ మేనేజర్ కు టేకుమట్ల గ్రామస్తులు అందజేశారు టేకుమట్ల ఇందారం మధ్యలో సింగరేణి స్థలంలో మినీ స్టేడియం ఓపెన్ జిమ్ అలాగే గ్రామంలో సిసి రోడ్లు నిర్మించాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గోనె నరసయ్య ఈగ సురేందర్ అశోక్ శ్రీనివాస్ వినోద్ పాల్గొన్నారు

## రైట్ టు హెల్త్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుని ఎన్నిక



జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 6:
మంచిర్యాల జిల్లా రైట్ టు హెల్త్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా జైపూర్ మండలం పౌనూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రమేష్ గౌడ్ ను నియమించినట్టు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమైన తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం మానవులు తినే ఆహారం పూర్తిగా కల్తీ జరుగుతుందని రైట్ టు హెల్త్ ఫోరమ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు తన శక్తి మేరకు పని చేస్తానని తెలిపారు

## జిల్లా సనాతన హిందు దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గా దేవరకొండ నర్సింహ చారి



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
శిథిల అవస్థలో ఉన్న దేవాలయాల పునర్నిర్మాణం మరియు ఆధ్యాత్మిక భక్తి భావన ప్రజల్లో పెంపొదించే దిశగా ముందుకు పోతున్న తెలంగాణ రాష్ట్ర సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు యామన్ సింగ్ చైర్మెన్ యాదగిరి ల చేతులమీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా సనాతన హిందు దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గా దేవరకొండ నర్సింహ చారి ని నియమిస్తూ ఉత్తర్వులు అందచేశారు రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా కేవలం భక్తి భావన తో ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా సనాతన ధర్మం పట్ల గౌరవం ఆసక్తి మెరుగు పరిచే విధంగా కమిటీ కృషి చేయాలని కోరారు జిల్లాలో పూర్తి కమిటీ ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాల్సిందిగా ప్రతి హిందువు ప్రతి నిత్యం దేవాలయ దర్శనం చేసేలా భగవంతునిదర్శనంద్వారానే సర్వం సాధించగలమనే విశ్వాసం ధర్మ పరిరక్షణ కు కట్టుబడి ఉండాలని అన్నారు
నాపై నమ్మకంతో నన్ను నియమించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ భగవంతుని ఆశీస్సులతో రాష్ట్ర కమిటీ మరియు జిల్లాలో ఉన్న అన్ని రాజకీయ పక్షాల ముఖ్య నాయకుల పత్రిక ప్రముఖుల సహకారంతో హిందు ఆలయాల పరిరక్షణ సమితి ఆశయం నెరవేరుస్తామని జిల్లా అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి అన్నారు.

## ప్రజలకు సమస్యలు త్వరగా పరిష్కరించేలా

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి...





మల్కాజ్గిరి జనసముద్రంన్యూస్ 06:
ప్రజా సమస్యలు ప్రణాళిక బద్ధంగా సకాలంలో పరిష్కరించేందుకు వికాస్ నీతి అనే యాప్ ను ఆవిష్కరించడం జరిగింది
ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో అంటేనే సమస్యల వలయంగా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యే గా ఎన్నికయ్యానని అన్నారు. ఒక్కొక్కటిగా ప్రతి సమస్యను ఉన్నతాదికారులు, సంబంధిత మంత్రులు మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని
శాసనసభలో గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ సమస్యతాను ప్రస్తావించగా పరిష్కారం అయ్యిందని, నార్త్ హైదరాబాద్ ప్రజలకు కు మెట్రో రైల్ ఆవశ్యకతనుప్రస్తావిస్తేముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి డిపిఆర్. లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని,
పేద బ్రాహ్మణ విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ పంపిణీలో అధికారులు అలస్యం ప్రదర్శిస్తున్నారని ప్రస్తావించిన వెంటనే బ్రాహ్మణ పరిషత్ కు వైస్ చైర్ పర్సన్ గా శైలజ రామయ్యర్ ను నియమించారు
రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగాగళంవినిపిస్తేసంబంధితమంత్రి సానుకూలంగా స్పందించారని,త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని, వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయంతో పేద ప్రజలు కష్టపడి కొనుకున్న ఆస్తుల పై హక్కును కోల్పోతారని ప్రస్తావించగా సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తామని వెల్లడించింది,
అదే విధంగా తనకు ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలు తన దృష్టికి తెచ్చిన ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రైల్వే టోల్ గేట్ ల వద్ద ఆర్. యూ.బి.లు నిర్మించాలనే దృఢ సంకల్పంతో ఏడాది కాలంగా పక్కా ప్రణాళికతో అవసరమైన అన్ని అనుమతులు సంబంధిత శాఖల నుండి తీసుకు రావడంతో సక్సెస్ అయ్యానని, అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి చేశానని, ప్రభుత్వ భూములు కబ్జా నుండి కాపాడేందుకు విశేషాంగ కృషి చేస్తున్నానని, మల్కాజిగిరి నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్ మరియు అల్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం త్వరలోనే ఏర్పాటు చేస్తున్నందుకు గర్వంగా ఉన్నదని అన్నారు, ఇటీవల 8 కోట్ల రూపాయలను విద్యుత్ సంబంధిత సమస్యలు అనగా అదనపు సబ్ స్టేషన్ , కొత్తగా 100 ట్రాన్స్ఫార్మర్లు, 22 కిలోమీటర్ ల మేరకు త్రీ ఫేస్ వైరింగ్ మార్పిడి, గౌతమ్ నగర్ మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రజల దాహార్తి తీర్చేందుకు మహీంద్రా హిల్స్ లో భారీ 5ఎంఎల్ రిజర్వాయర్ నిర్మానికి విశేష కృషి చేసి సాధించుకున్నాం. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పై లోతుగా అధ్యయనం చేస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల సమస్య పై పోరాటం చేస్తున్నానని, తుర్కపల్లి గ్రామాన్ని వరద ముంపు నుండి కాపాడేందుకు ఆర్మీ మరియు బల్దియా అధికారులతో సమీక్ష నిర్వహించామని త్వరలో పరిష్కారం లభిస్తుందని,
ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ళల్లో రేషన్ కార్డుల పంపిణి లో కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తామని అన్నారు.

## అంగరంగ వైభవంగా రుక్మిణి దేవి-పాండురంగ స్వామి కళ్యాణం

### భక్తజనులకు మహా అన్నదానం





యాదాద్రి భువనగిరి జిల్లా
జనవరి.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి లో శ్రీ పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాల్లో భాగంగా సోమవారం రోజున రుక్మిణీదేవి-పాండురంగస్వామీ కల్యాణ మహోత్సవం భజన మండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపారు. స్థానిక శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం పక్కన గల పద్మశాలి సభా వేదికపై ప్రత్యేకంగా,శోభాయ మయంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో అమ్మవారి-స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అధిష్టింప చేశారు.పద్మ బ్రాహ్మణపురోహితులువేదోచారణలుచేయుచుండగా, మంగళ వాయిద్యాలు చేస్తుండగా,భక్తజనుల జయ జయ ధ్వనుల మధ్య స్వామి కల్యాణోత్సవం జరిగింది.ఈ ఉత్సవంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి శ్రీనివాస్,పద్మశాలి మహా జన సంఘంఅధ్యక్షుడుసీత శ్రీరాములు,శ్రీ మార్కండేశ్వర స్వామిదేవాలయంచైర్మన్ సీత సత్యనారాయణ,భజన మండలి అధ్యక్షుడు చక్రాల నరసింహ, ప్రధానకార్యదర్శి పుప్పాల నాగేశ్వర్,బిజెపి నేత కే.ధనంజయ్తోపాటుఆలయ,మండలికమిటీలప్రతి నిధులు,పట్టణప్రముఖులు,వ్యాపారస్తు లు,తదితరులు పాల్గొన్నారు.
వందలాదిగా భక్తజనులు హాజరయ్యారు

## చౌకన్ పల్లి బోర్గి గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

### చౌ కన్ పల్లి అధ్యక్షులుగా ఏసుదాస్ బోర్గి అధ్యక్షులుగా ఎం చరణ్





కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 6:
కంగ్టి మండల పరిధిలోని చౌకన్ పల్లి బోర్గి గ్రామాలలోఆదివారంరాత్రి నూతనంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు వేయడం జరిగింది ఈ సందర్భంగా ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూమాన్యశ్రీ మందకృష్ణ అన్న హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న 1000 గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శన ను విజయవంతం చేయాలని అన్నారు మాదిగ జాతి కోసం ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో తరలి రావాలి ప్రతి గ్రామాల నుండి తప్పనిసరిగా డప్పు మేళతో తరలి వెళ్లాలి అని పిలుపునిచ్చారు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ లో ఎన్నికైన చౌకన్ పల్లి గ్రామ ఉపాధ్యక్షులుగా కే వసంత్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా సతీష్ మాదిగ అనిల్ అలుబట్ మాదిగ శివరాజ్ కే యోహాన్ పీటర్ సాగర్ మాదిగ శాతప్ప మాదిగ కే సంజీవ్ సుమంత్ వీరప్ప దావీద్ జీవన్ బోర్గి గ్రామ ఉపాధ్యక్షులుగా ఫిలిప్ మాదిగఅశోక్ గిర్ని షేక్ అప్ప మాదిగ ప్రవీణ్ సాల్మన్ ఎం సుధాకర్ సోపాన్ మాదిగ ప్రవీణ్ సచిన్మాణిక్ ఈకార్యక్రమంలో ఎం జె ఎఫ్ డివిజన్ లుకన్వీనర్రమేష్బాబువైద్యనాథ్మనోహర్మల్లేష్భాస్కర్నాగనాథ్అబ్రహంతదితరులుపాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం జయప్రదం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న హిందూ సంఘాలు,సనాతన సాంప్రదాయవాదులు.

జనసముద్రం న్యూస్ జనవరి6 బ్యూరోచీఫ్ : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం మహాసభ జయప్రదం కావడంతో హిందూ సంఘాలు, సనాతన సాంప్రదాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

ఈ సభలో ప్రసంగించిన ప్రముఖులు ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రభావంతో భారతీయులలో చీలికలు తెచ్చే ప్రయత్నంలో భాగంగా హిందూ మత పెద్దల (ధర్మాధికారుల) ఆధ్వర్యంలో నడుస్తున్న మన దేవాలయాల వ్యవస్థను విదేశీ ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకొని హిందువులలో విభేదాలు సృష్టించడానికి ప్రయత్నం చేయడం జరిగిందని, బ్రిటీష్ పాలకుల కుట్రల వల్ల ఆసమయంలోనే హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం మొదలయ్యిందని, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం కొనసాగుతూ వస్తోందని శంఖారావంలో ప్రసంగించిన ప్రముఖులు తెలిపారు. ఈ విధానం వల్ల కుహాన లౌకికవాద ప్రభుత్వాల వల్ల 15 లక్షలఎకరాల కు పైగా ఉన్న దేవాలయాల భూములు అన్యాక్రాంతమవడం జరిగిందని, ప్రస్తుతం సుమారు 4 లక్షల ఎకరాల భూములు మాత్రమే దేవాలయాల వద్ద ఉన్నాయని, కనీసం ఇప్పటికైనా కోట్లాది మందిహిందువులు ముందుచూపుతో దేవాలయాల ఆస్తులపై దృష్టి పెట్టకపోతే ఉన్న ఆస్తులు కాస్త అదృశ్యం అయ్యే ప్రమాదం లేకపోలేదని భక్తులు భావిస్తున్నారు.

హైందవ శంఖారావంలో దేవాలయ సాంప్రదాయాలు, గతంలో కోల్పోయినఆల యాల ఆస్తుల స్వాధీనం, ప్రస్తుతం మిగిలి ఉన్న ఆస్తుల పరిరక్షణ మొదలగు విధానాలపై ఈనాటి సభలో చేసిన డిక్లరేషన్ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధం కావాలని దేవాలయాల ఆస్తుల పరిరక్షణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా ఇందుకు ఉపయోగపడుతుందని హిందూ సంఘాలు,సాంప్రదాయవాదులుఅభిప్రాయపడుతు న్నా రు. ఉన్నత న్యాయస్థానం తీర్పు ప్రకారం కేరళ రాష్ట్రంలో అనంతపద్మనాభ స్వామి వారి దేవస్థానం నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం పరిధి నుండి తొలగించిన విధంగానే తెలుగురాష్ట్రాలలో కూడా అమలు జరిగితే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

తెలుగు సినిమాల నిర్మాణంలో కూడా దేవతల పట్ల, దేవాలయాల పట్ల, ఇందు స్వామీజీల పట్ల వివక్ష చూపే విధంగా సన్నివేశాలను చిత్రించడం జరుగు తోందని, హిందూ సనాతన సాంప్రదాయాలను, మనపురాణాలను అగౌరవ పరచే విధంగా కొన్ని చిత్రాలలో చూపించడం జరుగు తోందని, సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ వ్యక్తం చేసిన అభిప్రాయాలు సరైనవే అని భక్తులు విశ్వసిస్తున్నారు.

హైందవ శంఖారావంలో చిన్న జీయర్ స్వామి, దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు దివ్యానంద భారతి, శివ స్వామి 150 మందికి పైగా ఇతర స్వామీజీలు, అనేకమంది చట్టసభల సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్న హైందవ శంఖారావం తీర్మానాల ను, డిక్లరేషన్ను అమలు చేయడం ప్రారంభించాలని ప్రభుత్వాలనుహిందూ భక్తులు కోరుతున్నారు.

# హుజురాబాద్ కాంగ్రెస్ పట్టణ మరియు మండల అధ్యక్షులకు సన్మానం



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 6 హుజురాబాద్) హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మేకల తిరుపతి, కొల్లూరి కిరణ్ కుమార్ లను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఏ అలిమ్, అంబేద్కర్ కమిటీ చైర్మన్ ఖలీద్ హుస్సేన్, పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, మంద బిక్షపతి, అమరేశ్వర్, అనూప్ తదితరులు పాల్గొన్నారు

# మూడు గ్రామాల ఆధ్వర్యంలో మహేంద్ర యూత్ కమిటీ ఎన్నిక



ఖానాపూర్ నియోజకవర్గం, జనవరి 06, (జనసముద్రం న్యూస్) జన్నారం: జన్నారం మండలంలోని కామన్ పెల్లి, దేవునిగూడ, కిష్టాపూర్ గ్రామాల మహేంద్ర యూత్ కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం ఆ మూడు గ్రామాల మహేంద్ర యూత్ సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని నియమించుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కోడిజుట్టు నరేష్, అధ్యక్షులుగా ఒడిపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా కోరుట్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఒడిపల్లి అంజయ్య, కోశాధికారి గా ఒడిపెల్లి రాజన్న బాపు, ప్రచారకార్యదర్శి గా మదిరే నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. ఎన్నికైన సభ్యులను, మూడు గ్రామాల మహేంద్ర యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.




# యాదాద్రి భువనగిరి కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా
జనవరి.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలిసి ఆర్జీలను స్వీకరించారు.ప్రజల నుండి48అర్జీలను స్వీకరించారు.

సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండాఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 35,జిల్లా పంచాయతీ శాఖ 6,హౌసింగ్3,మున్సిపాలిటీ,రోడ్లు,భవనాలుఎక్సైజ్,పరిశ్రమలు ఒక్కొకటి చొప్పున వచ్చాయి.ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈఓ శోభా రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి'



ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 6
జనసముద్రం న్యూస్
ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని బీజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ ప్రభుత్వాన్ని మంగళవారం కోరారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు సమగ్రశిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంచార్జిలచే తాత్కాలిక బోధన, కేజీబీవీల పర్యవేక్షణల వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు అని అన్నారు .

# చెరువు పూడిక తీత చేపట్టాలి




జనసముద్రం న్యూస్ భీమారం జనవరి 6:
భీమారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో గల దొరచెరువు పూడికతీత చేపట్టాలని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కాసిపేట రవి సోమవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగింది రైతు కాసిపేట రవి మాట్లాడుతూ నర్సింగాపూర్ గ్రామంలోని దొర చెరువు సుమారుగా (250) ఎకరాలకు గతంలో నీరు అందించేదని తద్వారా చెరువు కింద రెండు పంటలు పండేవని కానీ ఇప్పుడు చెరువు పూర్తిగా పట్టించుకునే వారు లేక అధ్వానంగా తయారయింది అన్నారు వర్షాకాలంలోనే నీరు ఉంటుందని కాబట్టి ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి చెరువు పూడిక తీత పనులు చేపట్టాలని తద్వారా గ్రామంలో ఉపాధి లభిస్తుంది అన్నారు

# ఘట్కేసర్ మున్సిపాలిటీ లో పర్యటించిన చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్






మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.06)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులో పర్యటించిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గత కొంత కాలంగా వార్డులోని ట్రాన్సఫర్మర్ డ్రిప్ అవడంతో సంబంధిత ఎలక్ట్రికల్ ఏఈ ని పిలిపించి మరమ్మతులు చేయించి ట్రాన్సఫర్ కి ఉన్న స్టాటర్స్ కొత్తవి వేయలని అదేశించడం జరిగిందని,అదేవిధంగా వార్డులో ఉన్న భావి ప్రక్కన ఉన్న మంచి నీటి పైప్ లైన్ లీక్ అవడంతో పైప్ లైన్ లీక్ అవకుండా మరమ్మతులు చేయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ యశ్వంత్ కుమార్,లైనమన్ రవి,వాటర్ లైనమన్ ఐలేష్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీవాసులు అందరినీ ఒకే వార్డుగా నియమించగలరు

- జన్నారం మండల తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ కు
- జన్నారం మండల బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు కు వినతి



ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 6
జనసముద్రం న్యూస్
జన్నారం మండలంలోని పొనకల్ పట్టణం పోలీస్ స్టేషన్ వెనకాల గల సుందరయ్య నగర్ కాలనీవాసులు, కాలనీవాసులందరికీ ఒకే వార్డుగా ఉండేటట్టు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు జన్నారం మండల తాజా మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ కు జన్నారం మండలం బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. తాజా మాజీ జెడ్పిటిసి వారి వినతికి స్పందిస్తూ ఆ కాలనీవాసులకు అన్ని రకాల సౌకర్యాలకు ముందుంటానని హామీ ఇచ్చారు బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ వారి కాలనీకి సిసి రోడ్లు నాళీలు ఎటువంటి సమస్యలు ఉన్న తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మగ్గిడి జయ ఆధ్వర్యంలో కాలనీ మహిళలు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram